95 NEWS
ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా
తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్

# 95 న్యూస్ e పేపర్

ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్

సంపుటి 03 సంచిక 48
శుక్రవారం మే 1, 2026
పేజీలు 8 వెల-5






# జవాబుదారీతనం పెంచేందుకే

## సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌తో జవాబుదారీతనం

- విద్యార్థులకు సకాలంలో పాఠ్య సామగ్రి అందాలి
- వస్తువుల నాణ్యత విషయంలో రాజీపడొద్దు
- ప్రతి విద్యార్థి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి
- సంక్షేమ శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2లో

**హైదరాబాద్,ఏప్రిల్ 30 :**
విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా సకాలంలో అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దుస్తులు, నోటు పుస్తకాలు, ఇతర సామగ్రి సకాలంలో అందితే విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపుతారని సీఎం అన్నారు. విద్యా శాఖతో పాటు బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలు, ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖల పరిధిలోని విద్యా సంస్థల్లోని విద్యార్థులకు అందజేసే సామగ్రి సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌పై ముఖ్యమంత్రి గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. గతంలో ఏ శాఖకు ఆ శాఖ ప్రొక్యూర్‌మెంట్, సరఫరా చేపట్టడంతో ఏకరూపత లోపించడంతో పాటు అనేక అక్రమాలు చోటుచేసుకునేవని... వాటిని అరికట్టేందుకు సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో దుస్తులు, నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ఇతర సామగ్రి సరఫరాకు సంబంధించి ఏ శాఖకు ఆ శాఖ చేపట్టడంతో అవకతవకలకు ఆస్కారం ఉండేదన్నారు. అటువంటి అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానంతో జవాబుదారీతనం పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రయత్నం చేస్తుందని... సరఫరాదారుల ప్రయోజనాలు కాపాడేందుకు కాదన్నారు. విద్యార్థులకు అందజేసే నోటు పుస్తకాలు, ట్రంక్ పె÷–టటెలు, ప్లేట్లు, గ్లాసులు, ట్రాక్ షూట్లు, బెడ్ షీట్లు, స్కూల్ బ్యాగ్లు, ఐడీ కార్డులు, యూనిఫాంలు అన్నీ నాణ్యమైనవే ఉండాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యతతో పాటు సకాలంలో అందడంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జూన్ 15 నాటికి విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా అందాలని, అలా అందగానే సరఫరాదారులకు చెల్లింపులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. విద్యార్థులకు అందజేసే వస్తువులకు సంబంధించి మండల స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

### శ్రామిక వర్గానికి ఎప్పుడూ అండగా ఉన్నాం

# కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నాం

- మేడు శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్



2లో

**హైదరాబాద్,ఏప్రిల్30**
మే డే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కార్మిక వర్గానికి ప్రత్యేకంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో కార్మిక వర్గ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నట్టు పేర్కొన్నారు. తమ ప్రభుత్వ పాలనలో కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని స్పష్టం చేశారు. శ్రామికులే తమ ప్రభుత్వ అభివృద్ధిలో అసలైన భాగస్వామ్యులని... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని చెప్పారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. మే డే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం రూ. 5 లక్షల ప్రమాద బీమా అమలు చేశామన్నారు. తెలంగాణ గిగ్, ఎ లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు తీసుకువచ్చినట్టు తెలిపారు.

### అక్రిడేషన్ కార్డులను అందచేసిన పొంగులేటి

# అర్హులందరికీ అందచేస్తామని ప్రకటన



**హైదరాబాద్,ఏప్రిల్30 :**
జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్త అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఎట్టకేలకు ప్రారంభమైంది. గురువారం హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టులకు ఈ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని, ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి రెండో ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఒకవేళ కార్డు పొందిన తర్వాత ఎవరైనా సంస్థ మారితే, ఆ సమాచారాన్ని అధికారులకు తెలియజేస్తే వారి కార్డులను తొలగించబోమని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అక్రిడిటేషన్ల సంఖ్య 32 వేల నుండి 35 వేల మధ్య ఉండేదని, తమ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీవోల వల్ల సుమారు 46 వేల మందికి లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయి కార్డుల్లో 2500 మందికి క్లియరెన్స్ ఇచ్చామని, జిల్లా స్థాయి కార్డుల మంజూరుపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. రాబోయే 15 రోజుల్లో అర్హులందరికీ కార్డుల మంజూరు పూర్తి చేస్తామని మంత్రి ప్రకటించారు. కొత్త దరఖాస్తులకు ఒక గడువు నిర్ణయించాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఖచ్చితమైన సంఖ్య తెలిస్తే, దాని ఆధారంగా జర్నలిస్టుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పాత కార్డుల గడువు ముగియడంతో, యుద్ధ ప్రాతిపదికన కొత్త కార్డుల జారీని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.



2లో..

### టీఅమ్ స్పిరిట్‌తోనే

# అవార్డే సాధించా

- మనమంతా కలసికట్టుగా పనిచేస్తే అద్భుతాలు
- 'డిన్నర్ విత్ ది రియల్ విన్నర్స్' కార్యక్రమంలో బాబు

**అమరావతి,ఏప్రిల్30 :**
టీమ్ ఏపీ కృషితోనే బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్–2025 అవార్డు వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మంత్రులు, అధికారులు, ఉద్యోగులే రియల్ విన్నర్స్ అని పేర్కొన్నారు. భవిష్యత్ లక్ష్యాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధి వ్యూహాలపై మంత్రులు, అధికారులతో సీఎం చర్చించారు. విభజన నుంచి అభివృద్ధి వరకు ఈ సమావేశంలో కీలక చర్చలు జరిగాయి. గురువారం బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్–2025 అవార్డు సీఎంకు వచ్చినందుకు మంత్రులు, సీఎస్, డీజీపీ, సెక్రటరీలు, హెచ్వోడీలకు ఆత్మీయ విందు సమావేశం ఏర్పాటు చేశారు.

# త్వరలో ట్రైబల్ వర్సిటి క్యాంపస్ నిర్మాణం

- రూ.7,823 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలు
- ప్రధాని పర్యటనపై కిషన్ రెడ్డి వెల్లడి




**హైదరాబాద్,ఏప్రిల్30 :**
సమ్మక్క– సారలమ్మ ట్రైబల్ యూనివర్సిటీ క్యాంపస్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. మే 10న హైదరాబాద్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. రూ.7,823 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తారని చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి ఈమేరకు మీడియాతో మాట్లాడారు. 'హైదరాబాద్‌లో పెట్రోలియం ఉత్పత్తులకు సంబంధించి టెర్మినల్‌ను ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. మహబూబ్‌నగర్‌లో రూ.3,175 కోట్ల విలువైన జాతీయ రహదారి పనులకు వర్చువల్‌గా శ్రీకారం చుట్టనున్నారు. హఫీజ్‌పేట, జోగులాంబ రైల్వేస్టేషన్లను, కాజీపేట– విజయవాడ మధ్య మూడో రైల్వే లైన్‌ను ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో రూ.85 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. హైదరాబాద్–యాదగిరిగుట్ట ఎంఎంటీఎస్ పనులు ప్రారంభమయ్యాయి. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తున్నాం. 2030 నాటికి రూ.9 లక్షల కోట్ల విలువైన టెక్స్‌టైల్ ఉత్పత్తులను ఎగుమతి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

- భారీగా పెరిగిన విద్యుత్ డిమాండ్
- అధికారులతో సమీక్షించిన డిప్యూటి సిఎం భట్టి
- కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తరాదని ఆదేశం





**హైదరాబాద్,ఏప్రిల్30 :**
రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజాభవన్‌లో విద్యుత్ సరఫరా పై ఇంధన శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో భానుడి భగభగలకు తోడు ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీలు, కూలర్ల వాడకం విపరీతంగా పెరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. దీనికి వ్యవసాయ అవసరాలు కూడా తోడవడంతో గ్రిడ్‌పై ఒత్తిడి పెరుగుతోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ మార్కెట్‌పై ఒత్తిడి ఉన్నప్పటికీ, రాష్ట్ర అవసరాలకు ఏమాత్రం లోటు రాకుండా పవర్ ఎక్స్ఛేంజీల ద్వారా అదనపు విద్యుత్ కొనుగోళ్లు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రులు, తాగునీటి సరఫరా పథకాలు మరియు అత్యవసర సేవలకు విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు.

02

### రేంవత్ తీరుతె పోలీస్ శాఖకు అప్రతిష్ట

# బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్,ఏప్రిల్30 :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రంలోని పోలీసులు తప్పుల మీద తప్పులు చేస్తున్నారని, హోంమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి పోలీసు డిపార్ట్‌మెంట్ బలి అవుతోందని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ నాయకులను ఇరికించే కుట్రలు చేస్తున్నారని వెల్లడించారు. ఈ కేసులో 350 మంది సాక్షులను విచారించి ఇప్పటి వరకు ఛార్జ్ షీట్ దాఖలు చేయలేదని విమర్శించారు. ఛార్జ్ షీట్‌లో బీఆర్ఎస్ నాయకుల పేర్లు పెట్టాలని అధికారులపై సీఎం ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు.ఒక సీనియర్ జర్నలిస్టును ఇరికించి, అతను సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ వేస్తే బీఆర్ఎస్ నాయకుల పేర్లు చెప్తారా లేదా అని బెదిరిస్తున్నారని ఆరోపించారు.

# టీఆర్ఎస్.. నాకు రాసిపెట్టి ఉందేమో..: కవిత



**హైదరాబాద్:**
'తెలంగాణ రక్షణ సేన' పేరు ఆమోదంపై కవిత హర్షం వ్యక్తం చేశారు. "ఈసీ నిబంధనలకు అనుగుణంగా జనవరిలో మొత్తం ఐదు పేర్లతో దరఖాస్తు చేసుకున్నాం. మూడో ప్రాధాన్యంగా ఇచ్చిన పేరును ఈసీ ఆమోదించింది. టీఆర్ఎస్.. నాకు రాసిపెట్టి ఉందేమో! రెండు దశాబ్దాలుగా తెలంగాణ సాంస్కృతిక పరిరక్షణ, పునరుజ్జీవం కోసం చేస్తున్న కృషిని కొనసాగిస్తా. రాష్ట్ర అస్తిత్వ పరిరక్షణే ధ్యేయంగా అంకితభావంతో పనిచేస్తా" అని కవిత 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు.ఈ నెల 25న కవిత ప్రకటించిన రాజకీయ పార్టీ 'టీఆర్ఎస్'కు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర సేన బదులు 'తెలంగాణ రక్షణ సేన' పేరును ఆమోదించింది. టీఆర్ఎస్ పార్టీకి అనుమతిస్తూ బంజారాహిల్స్‌లోని కవిత నివాసంలో ఎన్నికల సంఘం అధికారులు ఆమెకు లేఖ అందజేశారు. పార్టీ పేరుపై పత్రికల్లో ప్రకటన ఇవ్వాలని కవితకు ఈసీ సూచించింది. అదేవిధంగా కొత్త పార్టీ పేరుపై అభ్యంతరాలుంటే 30 రోజుల్లోపు తమ దృష్టికి తీసుకురావాలని తెలిపింది.

# జవాబుదారీతనం పెంచేందుకే సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌తో జవాబుదారీతనం

మొదటి పేజీ తరువాయి
అక్కడి నుంచి క్షేత్ర స్థాయిలో గ్రామాల్లోని పాఠశాలలు, హాస్టళ్లకు వస్తువులు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని, సరఫరాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు తీయించాలన్నారు. ప్రతి విద్యార్థికి వారికి అవసరమైన సామగ్రి అంతా అందిందా లేదా అనే దానిని చెక్ చేసుకోవాలని సీఎం ఆదేశించారు. నోటు పుస్తకాలు, యూనిఫాం, ఇతర సామగ్రి క్వాలిటీ... వాటిని అందుకున్న తర్వాత వారి భావాలను తెలియజేసేందుకు విద్యార్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సీఎం సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, విద్యాశాఖల మధ్య సమన్వయానికి ఒక కమిటీని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి షఫీఉల్లా, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బాల మాయాదేవి, సెర్ప్ సీఈవో దివ్య, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి సంతోష్, బిసి కార్యదర్శి బి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రామిక వర్గానికి ఎప్పుడూ అండగా ఉన్నాం

# కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నాం

మొదటి పేజీ తరువాయి
కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని సీఎం పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు, దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చొప్పున బోనస్ ఇచ్చినట్టు గుర్తు చేశారు. దాంతోపాటు, పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్టు వివరించారు. గల్ఫ్ దేశాల్లో పని చేసే తెలంగాణ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. తెలంగాణ కార్మికులు ఆయా దేశాల్లో ఏ కారణంతో మరణించినా.. వారి కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు.

### టీఅమ్ స్పిరిట్‌తోనే

# అవార్డె సాధించా

మొదటి పేజీ తరువాయి
వివిధ శాఖల్లో చక్కటి పనితీరు కనబరచిన జిల్లా, మండల స్థాయి ఉద్యోగులనూ విందుకు సీఎం ఆహ్వానించారు. 'డిన్నర్ విత్ ది రియల్ విన్నర్స్' అనే పేరుతో సీఎం ఆత్మీయ విందు ఇచ్చారు. డిన్నర్ కంటే ముందు మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సమావేశం ప్రారంభం కాగానే చప్పట్లతో సీఎం చంద్రబాబుకు మంత్రులు, అధికారులు, ఉద్యోగులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా మంత్రి పయ్యావుల కేశవ్ వ్యవహరించారు. ఈ విందుకు మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర విభజన, వైసీపీ హయాంలో జరిగిన పరిణామాలను ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. సీఎం చంద్రబాబు డీఎన్ఏలోనే సంస్కరణలు ఉన్నాయని పయ్యావుల వ్యాఖ్యానించారు. విద్యుత్, ఓపెన్ స్కై పాలసీ, టెలికాం రంగం, ఐటీ, డ్రిప్ ఇరిగేషన్, పీపీపీ వంటి రంగాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడే సంస్కరణలు తీసుకువచ్చారని పయ్యావుల ప్రస్తావించారు. రానున్న
రోజుల్లో ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, చేరుకోవాల్సిన లక్ష్యాలు, అనుసరించాల్సిన వ్యూహాలు, విధానాలపై ఈ సమావేశంలో సీఎం చర్చించారు. డిన్నర్ విత్ రియల్ విన్నర్స్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరును మంత్రి నారా లోకేశ్ వివరించారు. ప్రభుత్వంలో ఒక నిర్ణయం తీసుకున్న తర్వాత దాన్ని అమలు చేసేందుకు మంత్రులు, అధికారుల వెంటపడి టాస్క్ పూర్తి చేయించే బాధ్యతలను సీఎం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. పరిపాలనలోనూ, రాజకీయాల్లోనూ ఎలాంటి ఇగోలకు పోకుండా పనిచేసే వ్యక్తి చంద్రబాబు అని వ్యాఖ్యానించారు. పెట్టుబడులను తీసుకువచ్చే విషయంలో, పారిశ్రామిక వేత్తలను కలిసే విషయంలో ఇగోలను పక్కన పెట్టి టీమ్ స్ఫూర్తితో పని చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. సీఎం చంద్రబాబు చాలా సందర్భాల్లో 1995-1999 పాలన గురించి చెబుతారని... ఇకపై 2024-29 పాలన గురించి చెప్పుకునేలా తాము పనిచేస్తామని పేర్కొన్నారు. మంత్రులు, అధికారులు ఒక టీంగా పనిచేసి లక్ష్యాలను సాధించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. లక్ష్యాన్ని చేరుకున్న ప్రతీసారి మంత్రులకు సీఎం మరో కొత్త లక్ష్యాన్ని నిర్దేశిస్తారని మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. రీసెర్చ్ సెంటర్లుగా యూనివర్సిటీలు పనిచేస్తాయని మంత్రి లోకేశ్ వివరించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కోర్సులు తీసుకువస్తామని తెలిపారు. టెక్నాలజీ కాంపిటెన్సీ వచ్చేలా విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర యువతకు అంతర్జాతీయస్థాయిలో అత్యుత్తమ నైపుణ్యాలు నేర్పిస్తామని వెల్లడించారు. ఉద్యోగాల కల్పనపై సమీకృత పోర్టల్ ద్వారా సమాచారం అందజేస్తామని అన్నారు. పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పాఠ్యాంశాలు తీసుకువస్తున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత

మొదటి పేజీ తరువాయి
రాష్ట్రంలో అందుబాటులో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, జల విద్యుత్ ఉత్పత్తిని సమర్థంగా నిర్వహించాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున, అన్ని విద్యుత్ సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వివరించారు. రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ స్థిరంగా ఉందని, ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు తగిన ఏర్పాట్లు చేశామని అధికారులు మంత్రికి హామీ ఇచ్చారు. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని, అన్ని వర్గాల వినియోగదారులకు నమ్మకమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను కొనసాగించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ప్రభుత్వ అగ్ర ప్రాధాన్యమని స్పష్టం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, క్షేత్రస్థాయి సిబ్బందిని నిరంతరం అప్రమత్తంగా ఉంచాలని ఆదేశించారు.

## టెన్త్ ఫలితాల తీరు అభినందనీయం: బాబు

ఆంధ్రప్రదేశ్ పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యక్తం చేసారు. ఇది విద్యాశాఖలో వస్తున్న సానుకూల మార్పులకు అద్దం పడుతోందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు పెరగడం గమనార్హం. పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు సాధించిన ప్రగతిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. గతేడాదితో పోలిస్తే ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరగడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది ఇది కేవలం 81.1 శాతంగా మాత్రమే ఉందని గుర్తుచేశారు. బాలురతో పోలిస్తే బాలికలు 5.22 శాతం అధిక ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు మెరుగుపడటాన్ని ఆయన ప్రస్తావించారు. గతేడాది 72.8 శాతంగా ఉన్న ప్రభుత్వ బడుల ఉత్తీర్ణత, ఈసారి 78.39 శాతానికి పెరగడం స్ఫూర్తిదాయకమని అన్నారు.

# గుజరాత్ పోలీసుల అదుపులో మురుగన్ గ్యాంగ్

### గ్యాంగ్ సమాచారంతో మూడు ఫెర్టిలిటీ సెంటర్లలో సోదాలు

చిన్నారుల అక్రమ రవాణా కేసులో మురుగన్ గ్యాంగ్‌ను గుజరాత్ పోలీసులు అరెస్ట్ చేశారు. మూడు ఫెర్టిలిటీ సెంటర్లకు మురుగన్ గ్యాంగ్‌తో సంబంధాలు ఉన్నాయి. ఈ గ్యాంగ్ ఇచ్చిన సమాచారం మూడు ఫెర్టిలిటీ సెంటర్లలో గుజరాత్ పోలీసులు సోదాలు నిర్వహించారు. ఆదిలాబాద్‌లో గత ఏడాది వరకు ఇటుకల బట్టీలో పని చేసిన మురుగన్, కేవలం ఒక్క ఏడాదిలోనే చైల్డ్ ట్రాఫికింగ్‌లో కింగ్‌పిన్‌గా ఎదిగాడని పోలీసుల విచారణలో వెల్లడైంది. గత ఏడాది చైతన్యపురి కేసులో మురుగన్ పేరు వెలుగులోకి వచ్చింది. గత ఏడాది మూడు నెలల పాటు జైల్లో ఉన్న అతడు జూలైలో
విడుదలయ్యాడు. ఆపై దేశవ్యాప్తంగా చైల్డ్ ట్రాఫికింగ్ ముఠా నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకున్నాడు. అతడి భార్య కృష్ణవేణి మరో గ్యాంగ్‌ను నడుపుతున్నట్టు గుజరాత్ పోలీసులు గుర్తించారు. ఈ మురుగన్ గ్యాంగ్ ఒక్క ఏడాదిలోనే 25 మంది చిన్నారులను విక్రయించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ప్రస్తుతం మురుగన్ గ్యాంగ్ సభ్యులు గుజరాత్ పోలీసుల అదుపులో ఉన్నారు. వారి విచారణలో మురుగన్ గ్యాంగ్‌కు మూడు ఫెర్టిలిటీ సెంటర్లతో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మురుగన్ గ్యాంగ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు వారిని గుజరాత్‌కు తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఫెర్టిలిటీ సెంటర్ల ప్రమేయానికి సంబంధించి పూర్తి స్థాయిలో గుజరాత్ పోలీసులు విచారణ చేపట్టారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లోని ప్రముఖ నోవా ఐవీఎఫ్ ఫర్టిలిటీపై గుజరాత్ పోలీసులు తనిఖీలు చేశారని ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ విషయంపై నోవా సంస్థ నిర్వాహకులు క్లారిటీ ఇచ్చారు. చిన్నారుల అక్రమ రవాణా కేసులో మురుగన్ గ్యాంగ్‌కు.. తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. తమ ఫర్టిలిటీ సెంటర్లపై గుజరాత్ పోలీసులు తనిఖీలు చేయలేదని వెల్లడించారు. చట్టానికి అనుగుణంగా తాము క్లినిక్ సెంటర్లు నిర్వహిస్తున్నామని, క్లినికల్, ఎథికల్, లీగల్ ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. సోషల్ మీడియాలో తమ ఫర్టిలిటీ సెంటర్లపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలు పూర్తి అవాస్తవమని, ఎలాంటి ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు తమ సెంటర్లపై జరగలేదని వివరణ ఇచ్చారు. రోగులకు ఉత్తమ సేవలు అందించడమే తమ లక్ష్యమని నోవా ఐవీఎఫ్ ఫర్టిలిటీ నిర్వాహకులు పేర్కొన్నారు.

# లోకేశ్ పక్కా ప్రణాళిక గుణాత్మక మార్పులు: పల్లా

విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ విజన్, పక్కా ప్రణాళికతో విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది పడిందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఏపీలో పదో తరగతి ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. ఈ నేపథ్యంలో అమరావతిలో ఏపీ టీడీపీ చీఫ్ పల్లా శ్రీనివాసరావు స్పందించారు. మంత్రి నారా లోకేశ్ అమలు చేసిన 100 రోజుల ప్రణాళికతో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో గుణాత్మక మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆయన తెలిపారు. పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరగడం అభినందనీయమని ఏపీ టీడీపీ చీఫ్ చెప్పారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఉత్తీర్ణత శాతం పెరగడం విద్యా రంగంలో పురోగతికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు రావడంతోపాటు బాలికలు ముందుండటం శుభపరిణామం అని పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

## కుప్పం విమానాశ్రయానికి తొలగిని అడ్డంకులు
### భూసేకరణపై పిటిషన్లు కొట్టివేసిన సుప్రీం

చిత్తూరు జిల్లాలో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న కుప్పం విమానాశ్రయ ప్రాజెక్టుకు పెద్ద ఊరట లభించింది. భూసేకరణపై కొనసాగుతున్న న్యాయపరమైన వివాదాలకు ముగింపు పలుకుతూ సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. కుప్పం విమానాశ్రయం కోసం చేపట్టిన భూసేకరణను సవాల్ చేస్తూ దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో ముందుగా ఏపీ హై కోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్టు కోసం సుమారు 150 ఎకరాల భూమిని సేకరించేందుకు చిత్తూరు జిల్లా కలెక్టర్ జారీ చేసిన నాలుగు నోటిఫికేషన్లు చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు తేల్చింది. భూమి అనుకూలతపై సరైన ఆధారాలు లేవంటూ చక్రపాణి రెడ్డి, ఇతరులు చేసిన వాదనలను కోర్టు తిరస్కరించింది. ఈ కేసుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఇతర అనుబంధ పిటిషన్లు కూడా ముగిసినట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈ ప్రాజెక్టుకు ఉన్న న్యాయపరమైన అన్ని అడ్డంకులు పూర్తిగా తొలగిపోయాయి. ఈ తీర్పుతో కుప్పం విమానాశ్రయ పనులు త్వరలోనే వేగవంతం కానున్నాయి. ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదల, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల పెరుగుదల వంటి అంశాలకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది. కుప్పం విమానాశ్రయ నిర్మాణం పూర్తయితే దక్షిణ ఆంధ్రప్రదేశ్‌కు మెరుగైన ఎయిర్ కనెక్టివిటీ, సమీప ప్రాంతాల ఆర్థిక వృద్ధి, టూరిజం అభివృద్ధి వంటి ప్రయోజనాలు కలగనున్నాయి.

## చిన్నారిని మింగిన మిషన్ భగీరథ గుంత

### పూడ్చకుండా ఉంచడంతో గుంతలో పడ్డ ఐదేళ్ల మోక్షిత
### అధికారుల తీరుపై గ్రామస్థుల ఆందోళన

జిల్లాలోని బచ్చన్నపేట మండలం ఆలీంపూర్ గ్రామంలో అత్యంత విషాదకర ఘటన చోటుచేసుకుంది. అధికారుల నిర్లక్ష్యం ఒక పసి ప్రాణాన్ని బలితీసుకుంది. మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మత్తుల కోసం తవ్విన గుంతను అలాగే వదిలేయడంతో, ప్రమాదవశాత్తు అందులో పడి మోక్షిత అనే ఐదేళ్ల చిన్నారి మృతి చెందింది. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం అలుముకుంది.స్థానికుల కథనం ప్రకారం.. ఆలీంపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఎదుట మిషన్ భగీరథ పైపులైన్ లీక్ కావడంతో, సుమారు 20 రోజుల క్రితం అధికారులు మరమ్మత్తుల కోసం 4 మీటర్ల లోతున భారీ గుంతను తవ్వారు. అయితే, మరమ్మత్తులు పూర్తయినా లేదా మధ్యలో నిలిచిపోయినా, ఆ గుంతను పూడ్చకుండా అధికారులు అలాగే వదిలేశారు. గత మూడు వారాలుగా ఆ మృత్యు గుంత పాఠశాల ముందే దర్శనమిస్తున్నా, ఏ ఒక్క అధికారి కూడా దాని భద్రత గురించి పట్టించుకోలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలీంపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్రంలో కవిత అనే మహిళ ఆయాగా పనిచేస్తోంది. ఆమె తన ఇద్దరు కుమార్తెలు దక్షిత , మోక్షితలను వెంటబెట్టుకుని పాఠశాలకు వచ్చింది. తల్లి లోపలికి వెళ్లిన క్రమంలో, ఆడుకుంటూ వెళ్లిన మోక్షిత ప్రమాదవశాత్తు ఆ గుంతలో పడిపోయింది. పక్కనే ఉన్న అక్క దక్షిత ఈ విషయాన్ని వెంటనే తల్లికి చెప్పడంతో, కవిత పరుగులు తీస్తూ వచ్చి తన చిన్నారిని కాపాడుకునేందుకు గుంతలోకి దూకింది. కవితతో పాటు దక్షిత కూడా గుంతలోకి దూకింది. గుంతలో మునిగిపోతున్న వారిని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి ముగ్గురినీ బయటకు తీశారు. అయితే, అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. తల్లి కవిత, అక్క దక్షిత ప్రాణాలతో
బయటపడినప్పటికీ, ఐదేళ్ల మోక్షిత అప్పటికే మృతి చెందింది. అల్లారుముద్దుగా పెంచుకున్న బిడ్డ తన కళ్లముందే విగతజీవిగా పడి ఉండటంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. మిషన్ భగీరథ అధికారుల బాధ్యతారాహిత్యం వల్లే మోక్షిత ప్రాణాలు కోల్పోయిందని ఆగ్రహించిన బంధువులు, గ్రామస్తులు చిన్నారి మృతదేహంతో ఆందోళనకు దిగారు. స్కూల్ ఎదుటే అంత లోతైన గుంతను 20 రోజుల పాటు పూడ్చకుండా వదిలేయడం అధికారుల నేరపూరిత నిర్లక్ష్యమేనని వారు మండిపడుతున్నారు. తక్షణమే బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని , బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనతో ఆలీంపూర్ గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది.

# సీతారాం ఆత్మహత్యలో చీకటి కోణం భార్య అక్రమ సంబంధాలతో తీవ్ర మనోవేదన

- తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డ టెక్కీ
- సూసైడ్ నోట్ ఆధారంగా వివరాలు వెల్లడి

రాష్ట్రంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో కలకలం సృష్టించిన టెకీ సీతారాం ఆత్మహత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో సీతారాం రాసిన 19 పేజీల సూసైడ్ నోట్ బయటకు రావడంతో ఆత్మహత్యకు గల కారణాలు తెలిశాయి. భార్య ఇతరులతో శారీరక సంబంధాలతో విసిగిపోయి సీతారాం ఆత్మహత్య చేసుకున్నట్టు నోట్ ద్వారా వెల్లడించాడు. తను వద్దని చెప్పినా వినలేదని సీతారాం పేర్కొన్నాడు. ఏపీలోని మార్కాపురానికి చెందిన సీతారాం, నంద్యాలకు చెందిన రేణుకకు 2018లో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. సీతారాం సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. సీతారాం కుటుంబం బాచుపల్లిలో స్థిరపడింది. అయితే రేణుక తన భర్తకు తెలియకుండా ముగ్గురితో అక్రమ సంబంధం పెట్టుకొని, ప్రైవేట్ వీడియోలు తీసుకుంది. ఆ దారుణాలు చూడలేక భర్త సీతారం హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. భర్తకు తెలియకుండా ముగ్గురితో అక్రమ సంబంధం పెట్టుకున్న రేణుక రమణారెడ్డి అనే వ్యక్తితో కలిసినప్పుడు ప్రైవేట్ వీడియోలు తీసుకుంది. ఆ వీడియోలను రమణారెడ్డి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా.. తన భార్య నిజ స్వరూపం తెలిసిన సీతారాం ఫిబ్రవరి నెలలో 19 పేజీల సూసైడ్ లేఖ రాసి హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.సూసైడ్ లేఖలో నా భార్య రేణుకకు ఏలోటు రాకుండా చూసుకున్నా.. కానీ ఆమె ఏడాదిన్నరలోనే ముగ్గురితో అక్రమంగా శారీరక సంబంధం పెట్టుకుంది. అంతేకాకుండా ప్రైవేట్ వీడియోలను రికార్డు చేసుకోగా.. ఓ లవర్ దానిని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. ఆ దారుణాలను చూసి నేను ఎలా తట్టుకోగలగాలి.. అసలు రేణుకకు ఏం కావాలి. ప్రేమనా లేక శృంగారమా..? నా భార్యకు ఏలోటు రాకుండా చూసుకున్నా.. కానీ ఆమె నాకు నమ్మక ద్రోహం చేసింది అంటూ తన ఆవేదన తెలుపుతూ బలవన్మరణానికి పాల్పడ్డాడు. సూసైడ్ నోట్ ఆధారంగా దర్యాప్తు జరిపి రేణుకతోపాటు ఆమె ఇద్దరు లవర్స్ రమణారెడ్డి, శ్రవణ్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. రేణుక నమ్మకద్రోహం వల్ల నెలకు రూ.2 లక్షలు సంపాదించే సీతారాం ప్రాణాలు పోగొట్టుకున్నాడని, ఇద్దరు పిల్లలు అనాథలు అయ్యారని కుటుంబసభ్యుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఆస్తిపన్ను తగ్గించేందుకు లంచం

### – ఎసిబికి పట్టుబడ్డ కాంట్రాక్ట్ ఉద్యోగి

జిల్లాలోని సదాశివపేట మున్సిపల్ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు చేపట్టిన సోదాలు ముగిశాయి. ఆస్తి పన్ను తగ్గించడానికి బిల్లు కలెక్టర్ ఒక వ్యక్తి నుంచి రూ.35 వేలు లంచం డిమాండ్ చేశాడు. అప్పటికే బాధితుడి నుంచి రూ. 20 వేలు తీసుకున్నాడు. మిగిలిన నగదు కూడా ఇవ్వాలంటూ బాధితుడిపై నిఖిల్ రెడ్డి ఒత్తిడి పెంచాడు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులను బాధితుడు ఆశ్రయించాడు. గురువారం రూ.15 వేలు బాధితుడి నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు నిఖిల్ రెడ్డి చిక్కాడు. అనంతరం సదాశివపేట మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ నేతృత్వంలో గురువారం సోదాలు చేపట్టారు. దాదాపు 4 గంటల పాటు ఈ సోదాలు కొనసాగాయి. నిఖిల్ రెడ్డిపై కేసు నమోదు చేసి కోర్టులో ప్రవేశపెట్టినట్లు ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ వెల్లడించారు. మున్సిపల్ కార్యాలయంలో నిఖిల్ రెడ్డి కాంట్రాక్ట్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడని డీఎస్పీ తెలిపారు

# సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి పార్టీ శ్రేణులను హెచ్చరించిన సజ్జల

ఓటర్ల జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండాలని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఎస్ఐఆర్ పై సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, పార్టీ ఐటీ, సోషల్ మీడియా, బూత్ కమిటీలకు సంబంధించి అధ్యక్షులు, పలు జిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ పేరుతో అధికార పక్షం చేసే అవకతవకలు, అక్రమాలను అడ్డుకోవాలని సూచించారు. పార్టీ ఓట్లు తొలగించకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. బూత్ కమిటీలు చేయబోయే పని చాలా కీలకమన్నారు. ఇటీవల సాంకేతిక పరిజ్ఞానం చాలా పెరిగిందన్నారు. అదే టెక్నాలజీ మోసం చేయడానికి కూడా వినియోగపడుతుందని వెల్లడించారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, మనం చాలా అప్రమత్తంగా పని చేయాల్సి ఉంటుందని వెల్లడించింది. ఓట్లు తీసివేయకుండా, అక్రమ ఓట్లు చేర్చకుండా చాలా జాగ్రత్త పడాల్సి ఉంటుంది. వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు నాయుడు తర్వాతే ఎవరైనా. 2019 ఎన్నికలకు ముందు 40 నుంచి 45 లక్షల ఓట్లు తొలగించారు. ఆ సమయంలో జగన్ నాయకత్వంలో ఢిల్లీకి వెళ్లి ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేశాం. 2002 నాటి ఓటర్ల జాబితాను ఆధారంగా తీసుకుని ఓటర్ల జాబితా సవరణ జరుగుతోంది. అప్పటి నుంచి రాష్ట్రంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. 1984 తర్వాత పుట్టి ఓటర్ల జాబితాలో ఉన్నవారు తిరిగి మళ్ళీ తమను తాము నిరూపించుకుంటేనే ఓటర్ల తుది జాబితాలో ఉంటారు.. ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి.
మిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్ఐఆర్‌లో భాగంగా 97 లక్షల మంది ఓటర్లను తొలగించారు. ఎస్ఐఆర్ ప్రారంభానికి ముందే అవసరమైన డేటా మొత్తం సిద్ధం చేసుకోవాలి. జోన్‌ల వారీగా చురుకైన కార్యకర్తలను గుర్తించి వారికి తగిన శిక్షణ ఇవ్వాలి. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా టీమ్‌లను సిద్ధం చేసి, ఎస్ఐఆర్‌పై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలి. మైక్రో లెవల్ మేనేజ్‌మెంట్, ఆర్గనైజేషన్ బలంగా ఉంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా విజయం సాధించవచ్చు. 2019 ఎన్నికల ఫలితాల కంటే మెరుగైన ఫలితాలు సాధించే సామర్థ్యం మనకు ఉందన్నారు.

## సలహాదారుగా విహెచ్ నియామకం

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావును రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమించింది. క్యాబినెట్ హోదా కల్పించి, వీహెచ్‌ను సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు డీజీపీగా పదవీ విరమణ చేసిన బత్తుల శివధర్‌రెడ్డిని ప్రభుత్వం రాష్ట్ర భద్రతా సలహాదారుగా నియమించింది.

# ఎల్ఆర్ఎస్ రాయితీ పథకం కేవలం మూడు నెలలకే పరిమితం

తెలంగాణ రాష్ట్రంలో అనుమతి లేని మరియు అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్న సామాన్య ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. పెండింగ్‌లో ఉన్న లేఅవుట్ల క్రమబద్ధీకరణను వేగవంతం చేసే ఉద్దేశంతో, ఎల్ఆర్ఎస్ ఫీజు మరియు ఇతర చార్జీలపై ఏకంగా 25 శాతం రాయితీని ప్రకటిస్తూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ఈ మేరకు జీఓ ఎంఎస్ నెం. 131ని విడుదల చేసింది. ఈ రాయితీ పథకం మే 1నుంచి జూలై 31 వరకు మూడు నెలల పాటు అందుబాటులో ఉంటుంది. ఈ గడువు లోపు తమ ఎల్ఆర్ఎస్ చార్జీలను చెల్లించే దరఖాస్తుదారులకు మాత్రమే ఈ 25 శాతం డిస్కౌంట్ వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ పక్రియను పూర్తి చేయడంలో ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్పించడం. రాయితీ ప్రకటించడం ద్వారా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ప్లాట్లను/లేఅవుట్లను రెగ్యులరైజ్ చేసుకుంటారని ప్రభుత్వం భావిస్తోంది.




1. 40,41 సర్కిల్‌లో పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు.
2. రాంనగర్‌లో అనుమతులపై అనుమానాలు.
3. చిక్కడపల్లిలో చిన్న స్థలంలో భారీ భవనం నిర్మాణం.
4. రాజకీయ ప్రభావం... అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు.

95 న్యూస్ హైదరాబాద్: ముషీరాబాద్, కవాడిగూడ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాల వ్యవహారం రోజురోజుకు చర్చనీయాంశంగా మారుతోంది. నియమ నిబంధనలు పట్టించుకోకుండా నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు స్థానిక ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.రాంనగర్ ప్రాంతంలోని పక్కింటి నెంబర్ 1-9-252-105-ఇ-3 వద్ద పాత నిర్మాణంపై కొత్తగా అంతస్తులు జోడిస్తూ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అనుమతులు లేకుండానే ఈ నిర్మాణం జరుగుతోందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై సంబంధిత శాఖలు ఇప్పటివరకు స్పందించకపోవడం గమనార్హం.ఇదే సమయంలో చిక్కడపల్లి పరిధిలోని జోహార్ నగర్‌లో పక్కింటి నెంబర్ 1-1-364/20/బీ వద్ద సుమారు 100 గజాల స్థలంలో ఐదు అంతస్తుల భవనం నిర్మాణం జరుగుతోందని సమాచారం. చిన్న స్థలంలో భారీ నిర్మాణం చేపడుతున్నందున భద్రతాపరమైన సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.స్థానికుల వాదన ప్రకారం, కొందరు నిర్మాణదారులు రాజకీయ పలుకుబడి ఆధారంగా నిబంధనలను పక్కనబెట్టి పనులు కొనసాగిస్తున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనివల్ల సాధారణ ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది.స్థానిక నాయకుడు మాట్లాడుతూ, “ముషీరాబాద్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయి. అధికారులు చూస్తూ కూడా స్పందించకపోవడం బాధాకరం. సాధారణ ప్రజలకు ఒక రూల్, కొందరికి మరో రూల్ అనే పరిస్థితి ఏర్పడింది. వెంటనే పూర్తి స్థాయి విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి” అని డిమాండ్ చేశారు.ఇలాంటి అక్రమ నిర్మాణాలు భవిష్యత్తులో ప్రమాదాలకు దారితీసే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా అగ్ని ప్రమాదాలు, భూకంపాల సమయంలో ఇలాంటి భవనాలు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో భట్రాజు సంఘం ఎన్నిక పై వివాదం : రద్దు చేయాలని డిమాండ్

**కోరం లేకుండా ఎన్నికలు? భట్రాజు సంఘంలో ఉద్రిక్తతలు తీవ్రం**
**బాహ్య వ్యక్తి అధ్యక్షుడిగా ఎంపిక**
**ఎన్నికలపై పెద్ద ఎత్తున అభ్యంతరాలు**
**సభ్యులకు సమాచారం లేకుండా ఎన్నికలు నిర్వహణ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు**
**పారదర్శకత లేకపోవడంతో ఎన్నికలు రద్దు చేయాలన్న డిమాండ్ పెరుగుతోంది**



హైదరాబాద్ :
తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం హైదరాబాద్ జిల్లా-1 శాఖలో ఇటీవల నిర్వహించిన ఎన్నిక వివాదాస్పదంగా మారింది. మార్చి 22, 2026న జరిగిన ఈ ఎన్నికలను రద్దు చేయాలని ఓంకారం కీర్తి సంతోష్ రాజ్ రిజిస్ట్రార్ మరియు హామీల కార్యాలయానికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.
సంఘ ప్రతినిధుల ప్రకారం, ఈ ఎన్నికలు సరైన కోరం లేకుండా నిర్వహించబడినట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో సుమారు 120 కుటుంబాలు ఉన్నప్పటికీ, కేవలం 28 మంది సభ్యులతోనే ఎన్నికలు జరపడం పై తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది. పలువురు సభ్యులు ఎన్నికల ప్రక్రియ గురించి ముందస్తు సమాచారం ఇవ్వలేదని ఫిర్యాదు చేయడం గమనార్హం.
ఇక అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రాంతం వాసి కావడం హైదరాబాద్ జిల్లా-1కు చెందినవారు కాకుండా మెడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు చెందినవారని కమిటీ పేర్కొంది.
అదనంగా సంఘ ఉపనిబంధనలను ఉల్లంఘిస్తూ సరైన సభ్యత్వ నమోదు లేకుండానే ఎన్నికలు నిర్వహించారని, తమ జిల్లాల్లో నివసించని వ్యక్తులను బాధ్యతలలో నియమించారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో, మార్చి 22న జరిగిన ఎన్నికల ఫలితాలను తక్షణమే రద్దు చేసి, అర్హులైన సభ్యులందరిని నమోదు చేసుకునేందుకు గడువు ఇవ్వాలని కమిటీ కోరింది. అలాగే, అధికారిక పర్యవేక్షణలో పారదర్శకంగా తిరిగి ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది. ఈ అంశంపై విచారణ జరిపి, కొత్త ఎన్నికల తేదీని ప్రకటించాలని జిల్లా రిజిస్ట్రార్‌ను కమిటీ కోరింది.

# జాప్యాన్ని ఉపేక్షించం...ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచండి

**-అధికారులకు మంత్రి పొంగులేటి స్పష్టీకరణ**




రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం కింద చేపట్టే గృహ నిర్మాణాలతోపాటు 'భూ భారతి' సమస్యల పరిష్కరించేందుకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక సమీక్షలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే గురువారం రాష్ట్ర రాజధానిలో హిమయత్ నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి సమీక్ష సమావేశం ఆయన నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేయించాలని, ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన సమస్యలేవైనా ఉంటే సత్వరం పరిష్కరించాలన్నారు. అలాగే భూములకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారాలకు పాటుపడాలన్నారు. ప్రజాప్రతినిధుల వద్దకు లేదా అధికారుల వద్దకు వచ్చే ఈ శాఖలకు సంబంధించిన సమస్యలు సత్వరం పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇక నుంచి సమస్యల పరిష్కారంలో జాప్యాన్ని ఉపేక్షించబోమని పొంగులేటి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన పథకాలతోపాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఉమ్మడి జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ ఎల్.రమణ, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాకూర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఆయా జిల్లాల కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్..

**విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 11 నుండి నిర్వహించనున్న విద్యాశాఖ వారోత్సవాలను సమర్థవంతంగా, ఘనంగా నిర్వహించాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి యోగితా రాణా అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడుతూ, ఏడు రోజులపాటు నిర్వహించాల్సిన కార్యక్రమాలపై మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమం మూడవ రోజున జిల్లాలోని సర్పంచ్‌లతో పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించి, విద్యాశాఖ చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థుల కోసం సెలవుల్లో జిల్లాలో రెండు కేంద్రాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ఈ శిక్షణకు హాజరయ్యేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చే విద్యా సంవత్సరంలో అకాడమిక్ ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ బృందాలను ఏర్పాటు చేసి పాఠశాలలను తనిఖీ చేయడం ద్వారా గుణాత్మక విద్యను పెంపొందించాలని సూచించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి మానివేసిన విద్యార్థులను తిరిగి బడికి హాజరయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వర్క్‌సైట్‌లు ఉన్న ప్రాంతాల్లో వర్క్‌సైట్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ దినోత్సవాన్ని జిల్లా, మండల స్థాయిలో ఘనంగా నిర్వహించాలని సూచించారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పెండింగ్‌లో ఉన్న టాయిలెట్ నిర్మాణాలను పూర్తి చేయాలని, ప్రజా పాలన కార్యక్రమాల్లో భాగంగా పెయింటింగ్‌లు, ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో సమగ్ర శిక్ష ఆర్థిక లావాదేవీలను స్పర్శ పోర్టల్‌కు బదిలీ చేయనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, సమన్వయకర్తలు వేణుగోపాల్, రాఘవేందర్, ౧+జుఔ×ణజ అసిస్టెంట్ ఇంజనీర్ సంతోష్ పాల్గొన్నారు.

# శాతవాహన ఇంజనీరింగ్ కళాశాలకు అన్ని రకాల వసతులు:

**-మంత్రి పొన్నం ప్రభాకర్**
**నాణ్యమైన విద్య అందించడానికి ప్రయత్నం చేస్తాం:**
**-ఉపకులపతి ఆచార్య ఉమేష్**



కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ ఉమ్మాపూర్‌లో సర్వే నెంబర్ 132/1 లో నిర్మించనున్న శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల భవన నిర్మాణాలకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించి, రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ స్థల పత్రాలను శాతవాహన ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ కి రిజిస్ట్రార్ సతీష్ కుమార్ పెద్దపల్లి కి అధికారికంగా అందజేస్తూ హుస్నాబాద్‌లో శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల మంజూరు కాగా, భవన నిర్మాణాల కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని ఈరోజు స్థలాన్ని విశ్వవిద్యాలయానికి అందజేస్తున్నామని, త్వరలోనే భవన నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని
విద్యార్థుల కోసం ఆధునిక హాస్టల్ భవనాలు నిర్మించబడతాయని, అన్ని వసతులతో కూడిన ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటవుతుందని, గ్రామీణ ప్రాంతంలోని ప్రశాంతమైన వాతావరణంలో ఈ విద్యాసంస్థ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, దీని అభివృద్ధికి ప్రభుత్వం తరఫున, స్థానిక ప్రజా ప్రతినిధిగా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడానికి చర్యలు తీసుకున్నామని మంత్రి స్పష్టం చేస్తూ విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యసించి, ఇంజనీరింగ్ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.
విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని సాంకేతిక కళాశాలలతో పాటుగా నాణ్యమైన విద్య అందించడానికి విశ్వవిద్యాలయం నడుము కట్టిందని దాని కొరకు పరిశ్రమలతో ఎంఓయూ లు కూడా కుదుర్చుకుంటున్నామని విద్యార్థులకు అత్యుత్తమమైన, నాణ్యమైన విద్యను అందించడమే మా ధ్యేయమని అన్ని రకాల మౌలిక వసతులను కుదుర్చుకొని మేటి ఇంజనీరింగ్ కళాశాలగా మార్చడానికి ప్రయత్నం చేస్తామని రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ తో కలిసి చెప్పారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన శిశుమందిర్ ఆచార్యులకు సన్మానం



కరీంనగర్ లో స్థానిక శ్రీ సరస్వతి శిశుమందిర్ హై స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) విద్యార్థులు ౫ూజ 2026 పరీక్షల్లో విశేషంగా ఉత్తమ ఫలితాలను సాధించిన సందర్భంగా పాఠశాలలో ఆనందోత్సాహాల నడుమ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సంవత్సరం మొత్తం 44 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 100% ఉత్తీర్ణత సాధించడం గర్వకారణం. అందులో 16 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించగా, ఉమ్మారెడ్డి నిశ్విత 570 మార్కులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఈ విజయానికి ప్రధాన కారణమైన ఆచార్యులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఆచార్యుల కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, కమిటీ సభ్యులు పాల్గొని ఆచార్యులను అభినందించారు. పాఠశాల భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలను సాధించాలని ప్రధానాచార్యులు మోర రణధీర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, బల్మూరి కరుణాకర్ రావు, మెచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, కొత్తూరు ముకుందం, పోలు సత్యనారాయణ, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, తాటి రాజేశ్వర్ రావు, రాపర్తి శ్రీనివాస్, నడిపెల్లి దీన్ దయాల్, అప్పిడి వకుల దేవి, మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కమీషనరేట్ కార్యాలయం లో ఘనంగా పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మానం

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలంపాటు విశేష సేవలందించిన ఏడుగురు పోలీసు అధికారుల పదవీ విరమణ సన్మాన కార్యక్రమం గురువారంనాడు కరీంనగర్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. కరీంనగర్ పోలీసు కమీషనరేటు కరీంనగర్ వన్ టౌన్ పోలీసు స్టేషన్ నుండి ఎస్సై ఏ. సత్యనారాయణ, సిఎస్బి నుండి ఎస్సై డి. శ్రీనివాస్,ఏ
ఆర్ విభాగం నుండి సర్దార్ భగవాన్ సింగ్, మానకొండూరు పోలీసు స్టేషన్ నుండి ఏఎస్సై ఖాజా జమాలుద్దీన్, ఏఆర్ విభాగం నుండి ఏఆర్ ఎస్సై పి. లక్షయ్య, కొత్తపల్లి పోలీసు స్టేషన్ నుండి ఏఎస్సై హెచ్ వెంకటరమణ, ఏఆర్ అట్టాచ్డ్ హెడ్ కానిస్టేబుల్ రంగస్వామి లు పదవీ విరమణ పొందారు.
?కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ డిసీపీ మాట్లాడుతూ. అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా, నిబద్ధతతో పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు. అధికారులు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకమని, ఆ సహకారం వల్లే వారు సమర్థవంతంగా పనిచేయగలిగారని గుర్తు చేశారు. పదవీ విరమణ తర్వాత అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.
అడిషనల్ డీసీపీ స్వయంగా పదవీ విరమణ పొందిన ఏడుగురికి పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారికి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శు భాకాంక్షలు తెలిపారు.
?ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ సంక్షేమం కిరణ్ కుమార్, కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్సై మామిడి సురేందర్, ఆర్ ఎస్సై తిరుపతి మరియు ఇతర అధికారులు, సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నిజాన్ని బయట పెడితే దాడులా ?



నిజాన్ని వెలుగులోకి తీసుకురావాలనుకున్న జర్నలిస్టులపై దాడులు చేయడం అమానుషం అని భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోషియేషన్ అధ్యక్షుడు సత్యం గౌడ్ అన్నారు.
తాజాగా ప్రముఖ పత్రికలో పనిచేస్తున్న ఒక రిపోర్టర్‌ను హత్య చేయడం జర్నలిజం రంగంపై తీవ్రమైన మచ్చగా మారింది. ఈ ఘటనను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని,
ప్రజాస్వామ్యంలో మీడియా నాల్గవ స్థంభం కాబట్టి నిజాలను బయటపెట్టే బాధ్యత జర్నలిస్టులదని అయితే, వారి ప్రాణాలకు భద్రత లేకపోవడం చాలా బాదాకరం అని,ఒక రిపోర్టర్‌ను చంపడం అనేది కేవలం ఓ వ్యక్తిపై దాడి మాత్రమే కాదు, నిజంపై, స్వేచ్ఛపై దాడి అని అన్నారు.
జర్నలిస్టుల భద్రతను ప్రభుత్వం తక్షణం బలోపేతం చేయాలన్నారు. ఈ దాడులపై ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తుందని, ప్రశ్నించే జర్నలిజాన్ని రక్షించడం ప్రజాస్వామ్యాన్ని రక్షించడం కాదా అని ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలు అమలు చేయాలన్నారు.
పత్రికా స్వేచ్ఛను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, జర్నలిస్టులపై దాడులను సమాజం మొత్తం కలిసి ఖండించాలన్నారు.

# ఎస్.ఎస్.సీ. పరీక్షల్లో మంచి మార్కులు

**సికింద్రాబాద్ రిపోర్టర్ దొంతి నవీన్**



ఎస్.ఎస్.సీ. పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన లాలాపేట కు చెందిన దుర్గ హై స్కూల్ విధ్యార్థులను సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అభినందించారు. మోండా మార్కెట్ లోని ఆయన నివాసంలో స్కూల్ ప్రిన్సిపాల్ నరసింహా రెడ్డి నేతృత్వంలో పరీక్షల్లో 575 మార్కులు సాధించి టాపర్లు గా నిలిచిన ఛార్మి, 547 మార్కులతో రోహిత్, 541 మార్కులతో నిలిచిన పల్లవి తదితరులను పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా అభినందించారు.

# ఓటరు జాబితా సవరణ కోసం మే 1 నుండి నిర్వహించే ఇంటింటి సర్వే (౫×=) కార్యక్రమం

**సికింద్రాబాద్ రిపోర్టర్ దొంతి నవీన్**



సికింద్రాబాద్ : ఓటరు జాబితా సవరణ కోసం మే 1 నుండి నిర్వహించే ఇంటింటి సర్వే (౫×=) కార్యక్రమం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు.



సికింద్రాబాద్ నియోజకవర్గ బీ. ఆర్. ఎస్. పార్టీ ప్రతినిధుల సమావేశం బుధవారం సీతాఫలమండీ లో జరిగింది. ఈ సమావేశానికి పద్మారావు గౌడ్ అధ్యక్షత వహించగా, యువ నేత తీగుళ్ళ రామేశ్వర గౌడ్, మాజీ కార్పొరేటర్లు రాసురి సునీత, లింగని ప్రసన్న లక్ష్మీ, కంది శైలజ, సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ మే 1 వ తేదీ నుండి ఎన్నికల సంఘం ఆద్వర్యంలోని అధికారులు ఇంటింటికీ వచ్చి కుటుంబ సభ్యుల వివరాలు ఓటరు జాబితాతో సరి చూసుకుంటారని తెలిపారు.
ఇంటింటి సర్వే కు వచ్చే అధికారుల (దీూా) లతో సమన్వయం చేసుకునేందుకు గాను బిఆర్ఎస్ పార్టీ పక్షాన ఏర్పాట్లు జరిపామని తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో శ్రేణులు చురుకుగా పాల్గొనాలని పద్మారావు గౌడ్ సూచించారు. పార్టీ కి కష్ట పడి పని చేసేవారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. కష్టపడి పని చేసిన కార్యకర్తల వల్లే నేతలు రాణిస్తారని, తమ జీవిత కాలం పాటు గుర్తుంచుకుంటామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త రాజా సుందర్, ఎన్నికల ఏజెంట్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్





కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం రబీ పంట ధాన్యం కొనుగోలు కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష సమావేశాన్ని కలెక్టరేట్ మినీ సమావేశం మందిరం లో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీసీఎస్ఓ, డీఎం సివిల్ సప్లైస్, డీఏఓ, డీఆర్‌డీఏ, డీసీఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని పాడి కొనుగోలు కేంద్రాలలో (ధ్రాజం) కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. డీఆర్‌డీఏ, డీసీఓ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణను పెంచి కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రోజుకు 12,000 మెట్రిక్ టన్నుల కొనుగోలు, తరలింపును లక్ష్యంగా నిర్దేశించారు.

డీఎం సివిల్ సప్లైస్ అధికారులకు అన్నిధ్రాజలలో తగినంత గన్నీ బ్యాగులు, వాహనాలు అందుబాటులో ఉంచాలని, కొనుగోలు, రవాణా ప్రక్రియలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు.

డీసీఎస్ఓ అధికారులకు రైస్ మిల్లర్లతో సమన్వయం చేసుకుని ధాన్యం అన్‌లోడింగ్‌లో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించేలా చూడాలని సూచించారు.

ఇప్పటివరకు జిల్లాలో సుమారు 1.00 లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.

రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# స్వీయ గణన ప్రక్రియ ద్వారా జనగణన వేగవంతం,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,



జనగణన-2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ ద్వారా కార్యక్రమం వేగవంతం అవుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం సబ్బెపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జన గణనను 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన, 2వ విడతలో జనగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన, స్పష్టమైన జాబితా రూపొందించడం జరుగుతుందని, ఇందు కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు తగు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు జరగనున్న స్వీయ గణన ద్వారా జనగణన ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. స్వీయ గణన కార్యక్రమం నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖ వ్యక్తులు, గణన అధికారులు, యువత, స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా స్థాయి జనగణన అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను నవీకరించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో స్వీయ గణనపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమ కార్యచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు. మే 10వ తేదీ వరకు ఆన్ లైన్ లో https://se.census.gov.in వెబ్ సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని, ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నెంబర్ వినియోగించాలని, ఇండ్ల గణనకు సంబంధించి 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి రివ్యూ ద్వారా పరిశీలించుకోవాలని తెలిపారు. మే 11వ తేదీ నుండి ఇండ్ల గణన అధికారులు కార్యక్రమంలో భాగంగా ఇంటికి వచ్చినప్పుడు ఈ నెంబర్ ను అందించాలని తెలిపారు. ఆ సమయంలో ఏమైనా మార్పులు ఉన్నట్లయితే ఎన్యుమరేటర్ ద్వారా సవరించుకోవచ్చని తెలిపారు. వేసవి దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళలలో తమకు కేటాయించిన బ్లాక్ లలోని ఇండ్లను సందర్శించేలా కార్యచరణ రూపొందించుకోవాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. అంతకుముందు హాజీపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పంచాయతీ అధికారి సుమన్ తో కలిసి సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, ల్యాబ్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గర్భిణుల ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగే విధంగా ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా ప్రజలకు అవగాహన

# మహిళా మున్సిపల్ చైర్‌పర్సన్లకు శిక్షణ కార్యక్రమం..

**సోమాజిగూడలో పాల్గొన్న కామారెడ్డి చైర్‌పర్సన్ ఉమారాణి శ్రీనివాస్**



పురపాలక పరిపాలన శాఖ ఆధ్వర్యంలో మహిళా మున్సిపల్ చైర్‌పర్సన్లు, మేయర్ల కోసం సోమాజిగూడలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జణహీూ మరియు చీ×ఖవీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలువురు మహిళా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన చైర్‌పర్సన్లకు మున్సిపల్ విధులు, అర్బన్ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ, మొదటిసారి చైర్‌పర్సన్‌గా ఎన్నిక కావడం ఆనందంగా ఉందని, బాధ్యతగా పనిచేస్తానని తెలిపారు. మున్సిపల్ వ్యవహారాలపై అవగాహన పెంచుకోవడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. కార్యక్రమం నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, మేయర్లు, చైర్‌పర్సన్లు పాల్గొన్నారు..

# కిరణ్మయికి ఘన సన్మానం -- బదిలీపై ప్రజల్లో ఆవేదన

**సీనియర్ జర్నలిస్ట్ బొక్కల వేణు అభినందనలు..**
**“మీ వంటి అధికారులు అవసరం” అని ప్రశంసలు.**
**బదిలీలు విధి భాగమని కిరణ్మయి స్పందన..**
**ప్రజల సహకారం ఎప్పటికీ మరువలేనిదని వ్యాఖ్యలు**



సబ్‌కలెక్టర్‌గా పనిచేసిన కిరణ్మయి సన్మాన సభలో సీనియర్ జర్నలిస్ట్ అక్రిడేషన్ మెంబర్ బొక్కల వేణు పాల్గొని ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా పూల బొకే అందజేసి, మీలాంటి అధికారులు ప్రజలకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. కిరణ్మయి బదిలీపై వెళ్లడం పట్ల ప్రజల్లో కొంత బాధ ఉందని తెలిపారు. దీనిపై స్పందించిన కిరణ్మయి, సేవ చేసే అవకాశం లభించడం ఆనందంగా ఉందని, బదిలీలు విధి నిర్వహణలో భాగమని అన్నారు. ప్రజల సహకారం ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు...

# ఆర్టీసీ బస్సు ప్రమాదం...

**24 మంది ప్రయాణికులకు తప్పిన పెను ప్రమాదం..**



ఆర్టీసీ బస్సు ప్రమాదం: 24 మంది ప్రయాణికులకు తప్పిన పెను ప్రమాదం
మంచిర్యాల జిల్లా, వేమనపల్లి మండల కేంద్రంలో గురువారం ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. కళ్ళెంపల్లి నుంచి చెన్నూరు వెళ్తున్న బస్సు రోడ్డుపై ఉన్న కాచులాన్ని తాకి, కరెంట్ పోల్ విరిగి బస్సుపై పడింది. అదృష్టవశాత్తూ బస్సులోని సుమారు 24 మంది ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరా నిలిపివేసి మరమ్మతులు చేపట్టారు.

# గాలి పెల్లి లో పెద్దమ్మ జాతర బోనాల ఉత్సవాలు



ఇల్లంతకుంట మండలం గాలి పెల్లి లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ బోనాల జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. ఈ ఉత్సవాలు గ్రామంలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. పిల్లలు పెద్దలు మహిళలు అందరూ కలిసికట్టుగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముదిరాజ్ సంఘం సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు బుధవారం రోజు నుండి. శుక్రవారం వరకు మూడు రోజులు జరిగే ఈ ఉత్సవాల్లో అధిక సంఖ్యలో ముదిరాజ్ కుటుంబాలు పాల్గొనాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ.



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో వంగర కనకలక్ష్మీ అనే లబ్ధిదారుకు చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. బిల్లుల విషయంలో ఆందోళన చెందవద్దన్నారు. దశల వారీ బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్హోత్ర, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గోదారి శోభారాణి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గోదారి తిరుపతి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు నోముల అనిల్ కుమార్, గోదారి రాజమల్లు, ఇనుకొండ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సనాతన ధర్మ సేవా సమితి ఆధ్వర్యంలో అంబలి వితరణ కార్యక్రమం .

**-పాల్గొన్న మేయర్ కొలగాని శ్రీనివాస్**



గురువారం నగరంలోని 49 వ డివిజన్ భాగ్యనగర్ కాలనీలో హిందూ సనాతన ధర్మ సేవా సమితి ఆధ్వర్యంలో గాండ్ల మహదేవ్ పుట్టినరోజు సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో అంబలి వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని ప్రారంభించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో వేడిమిని తట్టుకోవాలంటే అంబలి , మజ్జిగ , పండ్ల రసాలు తీసుకోవాలని సూచించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మీ ప్రకాష్, బండ రమణారెడ్డి, బోయిన్పల్లి ప్రవీణ్ రావు, గాజా రమా శివరాం, కర్రె పద్మ అనిల్. సనాతన ధర్మ సేవా సమితి సభ్యులు భూమ రావు, ఈగం రవికుమార్, నారోతం రెడ్డి, లంబ సుధాకర్ రెడ్డి, నలమాచూ సంతోష్, రాజు, ముదుగంటి ప్రవీణ్, ఎన్నం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన వాణిజ్య కళాశాలలో పరిశోదక విద్యార్థినికి పిహెచ్డి పట్టా



శాతవాహన విశ్వవిద్యాలయంలోని కామర్స్ విభాగంలో స్మిత మహీంద్రాకర్ పరిశోధక విద్యార్థి “వర్కింగ్ ఆఫ్ యూపీఐ సిస్టం ఇన్ తెలంగాణ స్టేట్” అనే అంశం పైన పిహెచ్డి మౌఖిక పరీక్షను పూర్తి చేసుకుని డాక్టరేట్ పట్టాను డాక్టర్ డి. హరి కాంత్, కామర్స్ విభాగాధిపతి పర్యవేక్షణలో పూర్తి చేసారు. కామర్స్ విభాగంలో సమాజానికి ఉపయోగపడే ఒక మంచి అంశం పైన పరిశోధన జరిగిందని డాక్టర్ డి.హరికాంత్ పరిశోధక విద్యార్థి స్మితని అభినందించారు. శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ రిజిస్టర్ ప్రొఫెసర్ పెద్దపల్లి సతీష్ కుమార్ ని కలిసి ధన్యవాదములు తెలిపారు.

స్మిత కామర్స్ విభాగం లో వర్కింగ్ ఆఫ్ యూపీఏ సిస్టం ఇన్ తెలంగాణ -ఎ స్టడీ అనే అంశం పైన చేసిన పరిశోధన కాను పిహెచ్డి లభించిందని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు.

# లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో 108 శతఘటాభిషేకం



మాచారెడ్డి మండలం చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి జన్మదినం సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర, పండ్ల రసాలు. సుగంధ ద్రవ్యాలతో 108 అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించారు. వేద మంత్రాల నడుమ జరిగిన పూజా కార్యక్రమం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు.

# స్వీయ గణన ప్రక్రియ ద్వారా జనగణన వేగవంతం,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**





జనగణన-2027లో భాగంగా స్వీయ గణన ప్రక్రియ ద్వారా కార్యక్రమం వేగవంతం అవుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం సబ్బెపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జన గణనను 2 విడతలుగా నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన, 2వ విడతలో జనగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన, స్పష్టమైన జాబితా రూపొందించడం జరుగుతుందని, ఇందు కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు తగు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు జరగనున్న స్వీయ గణన ద్వారా జనగణన ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. స్వీయ గణన కార్యక్రమం నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖ వ్యక్తులు, గణన అధికారులు, యువత, స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా స్థాయి జనగణన అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను నవీకరించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో స్వీయ గణనపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమ కార్యచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు. మే 10వ తేదీ వరకు ఆన్ లైన్ లో https://se.census.gov.in వెబ్ సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని, ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నెంబర్ వినియోగించాలని, ఇండ్ల గణనకు సంబంధించి 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి రివ్యూ ద్వారా పరిశీలించుకోవాలని తెలిపారు. మే 11వ తేదీ నుండి ఇండ్ల గణన అధికారులు కార్యక్రమంలో భాగంగా ఇంటికి వచ్చినప్పుడు ఈ నెంబర్ ను అందించాలని తెలిపారు. ఆ సమయంలో ఏమైనా మార్పులు ఉన్నట్లయితే ఎన్యుమరేటర్ ద్వారా సవరించుకోవచ్చని తెలిపారు. వేసవి దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళలలో తమకు కేటాయించిన బ్లాక్ లలోని ఇండ్లను సందర్శించేలా కార్యచరణ రూపొందించుకోవాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని తెలిపారు. అంతకుముందు హాజీపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల పంచాయతీ అధికారి సుమన్ తో కలిసి సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, ల్యాబ్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. గర్భిణుల ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగే విధంగా ఆశ, ఆరోగ్య కార్యకర్తల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో భట్రాజు సంఘం ఎన్నిక పై వివాదం : రద్దు చేయాలని డిమాండ్



**•కోరం లేకుండా ఎన్నికలు? భట్రాజు సంఘంలో ఉద్రిక్తతలు తీవ్రం**

**•బాహ్య వ్యక్తి అధ్యక్షుడిగా ఎంపిక ఎన్నికలపై పెద్ద ఎత్తున అభ్యంతరాలు**

**•సభ్యులకు సమాచారం లేకుండా ఎన్నికలు నిర్వహణ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు**

**•పారదర్శకత లేకపోవడంతో ఎన్నికలు రద్దు చేయాలన్న**

**డిమాండ్ పెరుగుతోంది**

తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం హైదరాబాద్ జిల్లా-1 శాఖలో ఇటీవల నిర్వహించిన ఎన్నిక వివాదాస్పదంగా మారింది. మార్చి 22, 2026న జరిగిన ఈ ఎన్నికలను రద్దు చేయాలని ఓంకారం కీర్తి సంతోష్ రాజ్ రిజిస్ట్రార్ మరియు హామీల కార్యాలయానికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. సంఘ ప్రతినిధుల ప్రకారం, ఈ ఎన్నికలు సరైన కోరం లేకుండా నిర్వహించబడినట్లు ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో సుమారు 120 కుటుంబాలు ఉన్నప్పటికీ, కేవలం 28 మంది సభ్యులతోనే ఎన్నికలు జరపడం పై తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది. పలువురు సభ్యులు ఎన్నికల ప్రక్రియ గురించి ముందస్తు సమాచారం ఇవ్వలేదని ఫిర్యాదు చేయడం గమనార్హం. ఇక అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రాంతం వాసి కావడం హైదరాబాద్ జిల్లా-1కు చెందినవారు కాకుండా మెడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు చెందినవారని కమిటీ పేర్కొంది. అదనంగా సంఘ ఉపనిబంధనలను ఉల్లంఘిస్తూ సరైన సభ్యత్వ నమోదు లేకుండానే ఎన్నికలు నిర్వహించారని, తమ జిల్లాల్లో నివసించని వ్యక్తులను బాధ్యతలలో నియమించారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో, మార్చి 22న జరిగిన ఎన్నికల ఫలితాలను తక్షణమే రద్దు చేసి, అర్హులైన సభ్యులందరిని నమోదు చేసుకునేందుకు గడువు ఇవ్వాలని కమిటీ కోరింది. అలాగే, అధికారిక పర్యవేక్షణలో పారదర్శకంగా తిరిగి ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది. ఈ అంశంపై విచారణ జరిపి, కొత్త ఎన్నికల తేదీని ప్రకటించాలని జిల్లా రిజిస్ట్రార్‌ను కమిటీ కోరింది.

# ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ





భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయ సాధకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహారాజ్ పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ చల్లపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పకాడి బసవయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను సమాజంలో ప్రతిష్టించాల్సిన అవసరం ఉందన్నారు. కుల, మత భేదాలను పక్కనబెట్టి ప్రతి ఒక్కరూ సమాన హక్కులతో జీవించే సమాజ నిర్మాణమే అంబేద్కర్ లక్ష్యమని పేర్కొన్నారు. యువత ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులు చారకొండ వెంకటేష్,అంబేద్కర్ వాది బైరి నరేష్, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి జోగు రమేష్ ల చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వాళ్ళు మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గం దేశానికి దిశానిర్దేశం చేస్తుందని, ఆయన ఆలోచనలు ఎప్పటికీ సజీవంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సత్తురి ప్రసాద్ గౌడ్, మాజీ ఎంపిపి జయ ప్రకాష్, చెర్మూర్ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్, రాచుర్ సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ హనుమంత్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ ఉప్పు అపర్ణ తిరుమలరావు,మాదిగల ఐక్యవేదిక మండలాద్యక్షుడు దుళ్ల సామెల్, ప్రధాన కార్యదర్శి మల్లేష్,వార్డు మెంబర్స్ కొమ్ము వేంకటయ్య,దాస్సింగ్ నాయక్, అంజయ్య, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పకాడి రాంజనేయులు, కొమ్ము విజయ్ కుమార్, పకాడి జగదీష్,కొమ్ము జలందర్,కొమ్ము రవి,పకాడి శశికుమార్,కొమ్ము ఆనంద్, కొమ్ము పర్వతాలు,కొమ్ము భాస్కర్,ముదికొండ రమేష్,మీసాల రాజు,డీలర్ వెంకటయ్య, అంజయ్య, బాబురావు యువజన సంఘం సభ్యులు,పార్టీ నాయకులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలి,





**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల 1, తిమ్మాపూర్ గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించారు. ఈ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చే సమయంలో నిబంధన ప్రకారం మట్టి గడ్డలు, తప్ప, తేమ ఇతర నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం వేసిన తర్వాత ఆన్ లైన్ లో ట్రక్ షీట్ జనరేట్ చేయబడుతుందని, కొనుగోలు కేంద్రం, మిల్లుల టాగింగ్ ఆటోమేటిక్ గా అవుతుందని, ధాన్యం లారీ పక్కదారి పట్టకుండా జిపిఎస్ పరికరం బిగించబడి ఉంటుందని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణాలకు లోబడి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకుల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషెంట్ రిజిస్టర్, మందుల నిల్వలు, ల్యాబ్, వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వేసవి దృష్ట్యా వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో కొనసాగుతున్న పోస్టుమార్టం గది నిర్మాణ పనుల వివరాలు తెలుసుకొని త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి అజయ్ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**





ప్రధానమంత్రి అజయ్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసి లక్ష్యాలను సాధించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని వేమనపల్లి మండలం నీల్వాయి, సంపుట, నగరం, బుయ్యారం గ్రామాలలో పర్యటించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి అజయ్ పథకంతో పాటు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. నీల్వాయి గ్రామంలో నిర్వహించిన జనగణన శిక్షణ తరగతులకు హాజరై సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు అందించారు. జనగణన ప్రక్రియను ఖచ్చితంగా, పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించాలని సూచించారు. సుంపుటం గ్రామపంచాయతీని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు అటవీ శాఖ అధికారుల వల్ల నిలిచిపోయిన అంశంపై విచారణ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, అటవీ శాఖ అధికారి (ఎఫ్ఆర్ఓ), తహసీల్దార్‌తో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. నగరం గ్రామపంచాయతీ నూతన కార్యాలయ భవనాన్ని సందర్శించి, పెన్షన్ లబ్ధిదారులు, బి పి ఓ, పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి గ్రామంలోని సంక్షేమ పథకాల అమలు పరిస్థితిని సమీక్షించారు. బుయ్యారం గ్రామపంచాయతీని సందర్శించి ఎస్సి కాలనీలో పి.ఎం. అజయ్ పథకం క్రింద చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి అందుతున్న ప్రయోజనాల వివరాలు తెలుసుకున్నారు. పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలపై లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకుని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని, ప్రభుత్వం అందిస్తున్న రుణాలు, రాయితీలు, ఇతర అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, త్రాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పి.ఎం. అజయ్ పథకం కింద గుర్తించిన అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో డివిజనల్ పంచాయతీ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి,





**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల సాయికుంట ప్రాంతంలో చేపట్టిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి, క్రిటికల్ కేర్ విభాగాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు మరింత వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 129.25 కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయల వ్యయంతో క్రిటికల్ కేర్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు గుత్తేదారుల సమన్వయంతో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల పట్టణంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని సందర్శించి రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారి 63, 163 జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 20,000 నగదు పారితోషకం



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన జలగం తిరుపతిరావు ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ ప్రతిభ కనబరిచి 500 పై మార్పులు సాధించిన నలుగురు విద్యార్థులకు నగదు పారితోషకం ఇవ్వడం జరిగింది పి రేవంత్ 527కు 10000బి .హర్షిణి 523 కు 5000పి.సాయి సంజన 512 కు3000 సృజన 507 కు 2000 గ్రామ సర్పంచ్ అరవింద ఉపసర్పంచ్ బిట్ల బాబు విలేజ్ సెక్రటరీ చేతుల మీదుగా గ్రామస్తుల తల్లిదండ్రుల సమక్షంలో అందజేయడం జరిగింది కొలనూర్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో వరుసగా మూడవసారి హ్యాట్రిక్ ఫలితాలు సాధించినందుకు తల్లిదండ్రులు గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులను సన్మానించి అభినందించారు.

# ఘనంగా ఎమ్మెల్యే పాయం దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు.



కరకగూడెం మండల పర్యటనలో భాగంగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మరియు వారి సతీమణి ప్రమీల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఘనంగా వేడుకలను నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారితో కేక్ కట్ చేయించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడగా, వివిధ శాఖల అధికారులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మహిళలు పాల్గొని ఎమ్మెల్యే కి తమ శుభాకాంక్షలు తెలిపారు..

# పది ఫలితాల్లో విపిఆర్ విద్య పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**- 594 మార్కులతో టాప్ లో నిలిచిన సీహెచ్.మానస**
**- 100 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు**
**- పదో తరగతిలో ఫలితాల్లో మొత్తం 31 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. అందరూ ఉత్తీర్ణత.**



నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మానసపుత్రిక, విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నడుస్తున్న విపిఆర్ విద్య పాఠశాల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు 100కు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో సీహెచ్ మానస అనే విద్యార్థిని 600కు 594 మార్కులు సాధించి టాప్‌లో నిలిచింది. తర్వాత శ్రీ మాన్య 587 మార్కులు, నిదర్శిని 579 మార్కులు సాధించారు. పదో తరగతిలో ఫలితాల్లో మొత్తం 31 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా..31 మంది ఉత్తీర్ణత సాధించి విజయదుంధుబి మోగించారు. వారిలో 28 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించడం విశేషం. విద్యార్థులు సాధించిన విజయం పట్ల నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నెల్లూరులోని విపిఆర్ క్యాంపు కార్యాలయంలో విపిఆర్ దంపతులను కలిసిన సిహెచ్ మానసను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థిని ఉన్నత చదువులకు అవసరమయ్యే అన్ని సౌకర్యాలు, ఆర్థిక సహాయం అందిస్తామని వారు స్పష్టం చేశారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌ను, సిబ్బందిని, తల్లిదండ్రులను, విద్యార్థులను అభినందించారు. మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.
నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కనుపర్తిపాడులో వ్పా= ఫౌండేషన్ ఆధ్వర్యంలో
2016లో 'వి.పి.ఆర్ విద్య' పాఠశాల ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తూ వస్తున్నారు. పాఠశాలలో చదివే నిరుపేద పిల్లలకు అన్నీ ఉచితంగానే అందిస్తున్నారు. ప్రతి ఒక్క విద్యార్థికి స్కూల్ యూనిఫాం, పుస్తకాలు, షూస్, బ్యాగ్స్, ఇతర వస్తువులు అన్నీ ఉచితంగానే ఇస్తారు. పరిశుభ్రమైన వాతావరణంలో వండిన భోజనాన్ని పిల్లలకు మధ్యాహ్నం ఉచితంగా పెడతారు. అలాగే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నారు. ఆర్వో వాటర్ ప్లాంట్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరును పిల్లలకు సమకూరుస్తున్నారు.

# దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉంది అదే రేపటి తరం తలరాతను మారుస్తుంది:నేనావత్ బాలు నాయక్

**విద్యతోనే సమాజం ఎదుగుతుంది**
**●విద్యార్థుల భవిష్యత్ బలపడే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది**






దేవరకొండ నియోజకవర్గంలోని కొండల్లేపల్లి మండలం కోల్ ముంతల్ పహాడ్ గ్రామ రైతు వేదిక వద్ద 20 ఎకరాల్లో 200 కోట్లతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను రాష్ట్ర ఆర్ ఉబి శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శాసన మండలి సభ్యులు గుత్తా సుఖేందర్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ శాసన సభ్యులునేనావత్ బాలు నాయక్మా ప్రభుత్వం "విద్యతోనే సామాజిక మార్పు సాధ్యం" అన్న నమ్మకంతో, రాష్ట్రంలోని విద్యావ్యవస్థను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తోంది. దేవరకొండలో నిర్మిస్తున్న ఈ స్కూల్ భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా, ఒక గేమ్‌చేంజర్‌గా నిలుస్తుందని అన్నారు.ప్రతి నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో, దేవరకొండలో అత్యాధునిక సౌకర్యాలతో ఈ ప్రాజెక్ట్‌ను వేగంగా ముందుకు తీసుకొని రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ఎ. రేవంత్ రెడ్డి తో కలిసి ప్రారంభం చేసుకుందాం అని అన్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు క్యాంపస్‌లోనే ఉండే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం.విద్యార్థుల సమగ్రాభివృద్ధికి, క్రీడా కార్యక్రమాలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని ఈ సమగ్ర ఇంటిగ్రేటెడ్ స్కూల్ మోడల్ తెలంగాణ ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనం.పనులు వేగంగా సాగేందుకు ప్రతి 15 రోజులకు నిధులు విడుదల చేస్తున్నాం అని మంత్రి అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే డైట్ చార్జీలను 40%, కాస్మెటిక్ చార్జీలను 200% పెంచి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకున్నాం.ప్రజా ప్రతినిధులు, అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలు తెలుసుకునే విధానాన్ని అమలు చేస్తున్నాం.గ్రామీణ రహదారి సదుపాయాల అభివృద్ధి ద్వారా ప్రజల ప్రయాణ సౌలభ్యం పెరుగుతుందని, అలాగే స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఇది ఊతమిస్తుందని ఆయన పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను మరింత బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన రహదారులు అందుబాటులోకి రావడం వల్ల రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కొత్త అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు.ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.దేవరకొండలో ఉన్న 100 పడకల ఆసుపత్రిని 200 పడకలుగా చేయాలని మంత్రి ని కోరారు.దేవరకొండలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు అన్ని త్వరితగతిన పూర్తి చేసి రైతంగానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది.కొండమల్లేపల్లి గ్రామంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయంలో 80. 00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి రామ్మోహన్,మన్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు,వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్లు నాయిని జమున మాధవరెడ్డి, దొంతం అలివేలు సంజీవరెడ్డి,ఆర్ డి ఓ రమణా రెడ్డి గారు,డి ఈ ఓ ,కోల్ ముంతల్ పహాడ్ గ్రామ సరస్వతి రవినాయక్ ,సర్పంచ్ యుగేందర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ మెగా ఇంజనీరింగ్ సంస్థ లక్ష్మారెడ్డి,సెస్ ,ఛ ఈ , డబ్ల్యూ ఏ డి సి నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మండల మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు,మండల పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల పనులు త్వరగా పూర్తి చేయాలి,

**●తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా,**





ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన పనులు త్వరగా పూర్తి చేయాలనీ తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులతో ప్రభుత్వ పాఠశాలలలో మౌళిక వసతుల కల్పన, అకడమిక్ ప్యానెల్ విజిట్, ప్రీ ప్రైమరీ పాఠశాలలో వసతుల కల్పన, అధార్/అపార్ పురోగతి, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణ పురోగతి, కస్తూరిబా గాంధి, ఆదర్శ పాఠశాలల ఎస్ ఎస్ సి, ఇంటర్ తప్పిన విద్యార్థులకు శిక్షణ, ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా శాఖ వారోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి, మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ఇతర పూర్తి సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో ఫలితాల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని, గత ఫలితాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఆధార్/అపార్ నమోదు తప్పనిసరిగా చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థినులకు ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని సూచించారు. కస్తూరిబా గాంధీ విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులలో 10వ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షలలో అనుతీర్ణులైన వారికి సరైన శిక్షణ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా విద్యాశాఖ వారోత్సవాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సదుపాయాలు కల్పించడంతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన --ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా శాఖ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని, వారోత్సవాలలో భాగంగా పాఠశాలల్లో అదనపు గదులు, మౌలిక వసతుల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చట్టబద్ధమైన దత్తతతో పూర్తి ప్రయోజనాలు,

**●మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**





చట్టబద్ధమైన దత్తత ప్రక్రియతో తల్లిదండ్రులుగా పూర్తి ప్రయోజనాలు పొందవచ్చని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "దత్తత కార్యక్రమాలు ఔ ఫోస్టర్ కేర్ అవగాహన" జిల్లా స్థాయి సమావేశానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకం క్రింద చట్టబద్ధ దత్తత విధానం గురించి అవగాహన కల్పిస్తూ చట్టబద్ధంగా దత్తత పొందడం ద్వారా పూర్తి ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. చట్టబద్ధ, చట్టవిరుద్ధ దత్తత మధ్య తేడాలను వివరించారు. మరిన్ని వివరాలు, సహాయం కోసం 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చని తెలిపారు. దత్తత తల్లిదండ్రులు దత్తతకు ముందు, దత్తత తరువాత తమ అనుభవాలను పంచుకుంటూ చట్టబద్ధ దత్తత వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం చట్టబద్ధ దత్తత ప్రక్రియను సులభతరం చేయడానికి హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించడం జరిగిందని, వినియోగించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యుటీలు, ఆశా సూపర్వైజర్లు, దత్తత తల్లిదండ్రులు, డీసీపీయూ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ అభివృద్ధికి మరో కీలక అడుగు







రూ. 2 కోట్ల 69 లక్షలతో నాంపల్లి చెరువు బండ్ సుందరీకరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘనంగా శంకుస్థాపన చేశారుఈ అభివృద్ధి పనులతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధికి రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు అందమైన ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడనుంది పర్యాటక ఆకర్షణగా కూడా నాంపల్లి చెరువు బండ్ రూపుదిద్దుకోనుందిముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం చెరువులు కుంటలు నాళాల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తూ పర్యావరణ పరిరక్షణతో పాటు అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తోంది.

# హనియ ను సన్మానించిన పాషా...





రెండు రోజుల క్రితం విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 550 మార్కులు సాధించిన పట్టణానికి చెందిన వివేకానంద హైస్కూల్ విద్యార్థిని, మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ కూతురు హనియ హోరిన్ ను కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముజీబ్, రహిమోద్దీన్, షారు, మజార్, అనష్, అబుజర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**



ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెర్ప్ సమావేశానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ భారతి లతో కలిసి హాజరై స్వయం సహాయక సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలను విస్తరించాలని తెలిపారు. పెట్రోల్ బంకులు, డెయిరీలు, సోలార్ పవర్ ప్లాంట్లు, స్టిచింగ్, ప్లంబింగ్ వంటి రంగాల్లో మహిళలు ముందుకు రావాలని తెలిపారు. మహిళల సామర్థ్యాభివృద్ధి కోసం ప్రభుత్వం 100 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, సహాయక సంఘాల మహిళలు ఇందులో పాల్గొని సర్టిఫికెట్ పొందిన అనంతరం వారి నైపుణ్యాల ఆధారంగా ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు. మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉన్న రంగాలను గుర్తించి సహాయక సంఘాలు తమ కార్యకలాపాలను విస్తరించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో నిర్మించిన మహిళా శక్తి భవన్‌ను శిక్షణ కార్యక్రమాలకు వినియోగించుకోవాలని, ప్యాడీ కమిషన్‌లో సుమారు 65 శాతం స్వయం సహాయక సంఘాలకు చేరిందని తెలిపారు. రైతుల అవసరాలను గుర్తించి, వచ్చే పంట సీజన్‌కు అవసరమైన విత్తనాల ఎంపికలో స్వయం సహాయక సంఘాల సభ్యులు భాగస్వామ్యం కావాలని సూచించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిలో ఉందని, జిల్లా సమాఖ్య సభ్యులు ఆర్థికంగా లబ్ధి పొందాలని తెలిపారు. మెషిన్, సెంట్రింగ్, సిమెంట్ ఇటుక యూనిట్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యూనిట్ల స్థాపనకు ఇందిరా మహిళా శక్తి పథకం, పి ఎం ఎఫ్ ఎం ఈ ద్వారా ఆర్థిక సహాయం, శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# త్రైత శకం 48 కాలసూచిక ఆవిష్కరించిన ఎల్కతుర్తి ఎస్సై నరసింహారావు

**●ఎస్సై నరసింహారావును సన్మానించిన సదానిరంజన్ సిద్ధాంతి**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్‌ఐ నరసింహారావు చేత త్రైత శకం 48 కాలసూచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇందు జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి ఎల్కతుర్తి శాఖ అధ్యక్షుడు సదానిరంజన్ సిద్ధాంతి ఎస్‌ఐ నరసింహారావును శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్‌ఐ నరసింహారావు మాట్లాడుతూ, త్రైత శకం కాలసూచికలో ఆధ్యాత్మిక అంశాలను సమగ్రంగా, సరళమైన భాషలో పొందుపరిచినట్లు తెలిపారు. ఇందులో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు అందించిన జ్ఞానం విశదంగా వివరించబడిందని పేర్కొన్నారు.జీవాత్మ, ఆత్మ, పరమాత్మల విశిష్టతలను స్పష్టంగా వివరిస్తూ, "యుగాది" అనే పదం "ఉగాది"గా ఎలా మారిందో అర్థవంతంగా వివరించారని స్వామివారిని కొనియాడారు. అలాగే చైత్రమాసం నుండి ఫాల్గుణమాసం వరకు తెలుగు సంప్రదాయ కాలమానాన్ని ప్రతిబింబించే విధంగా ఈ కాలసూచిక రూపొందించబడినందుకు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సదానిరంజన్ సిద్ధాంతి, రాకేష్, స్రవంతి, రాణి, క్షేత్రగ్న, దివిజ, తనుష, ఋషి, మోక్షజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సారధికి ఆత్మీయ వీడ్కోలు!

డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి గురువారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయం వేదికగా నిర్వహించిన వీడ్కోలు వేడుక అత్యంత ఘనంగా, ఆత్మీయతతో కూడిన వాతావరణంలో సాగింది. సుదీర్ఘ కాలం పాటు పోలీసు శాఖలో వివిధ హోదాల్లో పనిచేసి, తనదైన ముద్ర వేసిన డిజిపి బి. శివధర్ రెడ్డి నిష్క్రమణ సమయంలో సహచర అధికారులు, సిబ్బంది భావోద్వేగానికి లోనయ్యారు.కార్యక్రమ ఆరంభంలో, శివధర్ రెడ్డి తన బాధ్యతలను శాంతిభద్రతల డిజిపి మహేష్ ఎం. భగవత్ కు అప్పగించారు. నూతన డిజిపి గా సి.వి. ఆనంద్ బాధ్యతలు స్వీకరించే వరకు, ఇన్చార్జ్ డీజీపీగా మహేష్ భగవత్ వ్యవహరించనున్నారు. అధికారిక బదిలీ ప్రక్రియ అనంతరం, వీడ్కోలు పలికేందుకు తరలివచ్చిన ఐపిఎస్ అధికారులు, సిబ్బంది కి చేతులు ఊపుతూ అభివాదం చేస్తూ తనను కలిసేందుకు వచ్చిన కరచాలనం చేస్తూ, ఆత్మీయంగా పలకరిస్తూ శివధర్ రెడ్డి ముందుకు సాగారు.అనంతరం పూలతో అలంకరించిన వాహనంపై నిలబడి, అందరికీ చేతులు ఊపుతూ అభివాదం చేశారు. పోలీసు సంప్రదాయంలో అత్యంత గౌరవప్రదమైన రీతిలో ఐపిఎస్ అధికారులు తాళ్లతో ఆ వాహనాన్ని తాగుతుండగా, ఇతర సిబ్బంది డిజిపి పై పూలు చల్లుతూ కార్యాలయ ప్రధాన ద్వారం వరకు సాగనంపారు.




# అందంగా ఉంటే సరిపోదు..: ప్రియాంక చోప్రాపై కొరియోగ్రాఫర్ ఫైర్

'రామ్-లీలా'లో వైట్ డ్రెస్‌లో 'రామ్ చాహే లీలా' అంటూ ప్రియాంక చోప్రా చేసిన డ్యాన్స్ సెన్సేషన్ క్రియేట్ చేసింది. 'దోస్తానా'లో దేశీ గర్ల్ అంటూ స్టెప్‌లతో అదరగొట్టారు. అంత గొప్పగా డ్యాన్స్ వేసే ప్రియాంక కెరీర్ ఆరంభంలో మాత్రం ఈ విషయంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన అనుభవాన్ని పంచుకున్నారు. కొరియోగ్రాఫర్ రాజు ఖాన్ తనపై అందరిముందే కోప్పడ్డారని తెలిపారు.

"నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో డ్యాన్స్ విషయంలో చాలా ఇబ్బందిపడ్డాను. ఒకవైపు స్టెప్స్ వేస్తూ.. కళ్లతో ఎక్స్‌ప్రెషన్స్ ఇవ్వడం కష్టంగా అనిపించేది. వీటితో పాటు నా పక్కన కోస్టార్‌కు మ్యాచ్ అయ్యేలా స్టెప్స్ వేయడం అసాధ్యంలా అనిపించేది. ఒకేసారి ఇన్ని పనులు ఎలా చేయాలని కంగారుగా ఉండేది. సౌత్ ఆఫ్రికాలో ఒక పాట చిత్రీకరణ సమయంలో కొరియోగ్రాఫర్ రాజు ఖాన్ నాపై అందరి ముందు అరిచారు. నా డ్యాన్స్‌పై అసహనం వ్యక్తంచేస్తూ మైక్ విసిరేసి అక్కడినుంచి వెళ్లిపోయారు. 'అందంగా ఉంటే సరిపోదు.. నటిగా రాణించాలంటే డ్యాన్స్ కూడా రావాలి. వెళ్లి నేర్చుకుని రా..' అని అరిచారు. దీంతో నేను పట్టుదలతో నేర్చుకున్నా. రోజుకు ఆరు గంటల పాటు కత్రినా కైఫ్‌తో కలిసి ప్రాక్టీస్ చేశా" అని కెరీర్ తొలినాళ్లను ప్రియాంక గుర్తుచేసుకున్నారు.

ప్రస్తుతం ప్రియాంక చోప్రా 'వారణాసి'లో నటిస్తున్నారు. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు (మీఘ్రవంస్త్ర ఝఎబ) హీరోగా ఈ సినిమా రానుంది. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో 'వారణాసి' విడుదల కానుంది. 'ఆర్ఆర్ఆర్'లో నాటు నాటు పాటలాగా.. ఈ సినిమాలో కూడా డ్యాన్స్‌కు అవకాశం ఉండే పాట ఉండాలని తాను రాజమౌళిని రిక్వెస్ట్

# అందుకే 'టాక్సిక్' మళ్లీ వాయిదా



కథానాయకుడు యశ్ నుంచి రానున్న కొత్త చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ విత్ గ్రోన్ అప్స్' మరోసారి వాయిదా పడింది. ఇది జూన్ 4న థియేటర్లలోకి రావాల్సి ఉండగా.. ఇప్పుడా తేదీకి దీన్ని తీసుకురావట్లేదని యశ్ సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటించారు. అంతర్జాతీయ మార్కెట్‌ని దృష్టిలో పెట్టుకునే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలియజేశారు. "కొన్ని చిత్రాలు అసలు మనమెందుకు సినిమాల్ని ప్రేమించామో గుర్తు చేస్తాయి. నాకీ 'టాక్సిక్' అలాంటి ఓ ప్రయాణమే. దీనికి ఇటీవల సినిమాకాన్‌లో దక్కిన ఆదరణ చూశాక.. ఇది ప్రపంచవ్యాప్తంగా అందరికీ చేరాల్సిన చిత్రమని అర్థమైంది. దీనికోసం ప్రస్తుతం అంతర్జాతీయంగా పంపిణీ, భాగస్వామ్యాల్ని కాంటాక్ట్ అవుతున్నాం. ఈ నేపథ్యంలోనే మా చిత్రాన్ని గతంలో ప్రకటించినట్లుగా జూన్ 4న విడుదల చేయలేకపోతున్నప్పటికీ.. ప్రపంచవ్యాప్తంగా ఆమోదయోగ్యమైన తదుపరి విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తాం. ఇప్పటికే దీని చిత్రీకరణ పూర్తయింది. నటుడిగా, నిర్మాతగా భారతీయ చిత్ర పరిశ్రమ గర్వపడే లాంటి చిత్రం చేయడం నా బాధ్యతగా భావిస్తున్నా. కొన్ని కథలకు ఓపిక అవసరం. మీకు అద్భుతమైన సినిమా అందిస్తానని మాటిస్తున్నా" అని యశ్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాకి గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహించగా.. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. దీన్ని ఇది వరకు మార్చిలో విడుదల చేయాలని భావించగా.. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా జూన్‌కి వాయిదా వేశారు. ఇప్పుడు గ్లోబల్ స్థాయిలో ఒకేసారి విడుదల చేయాలన్న లక్ష్యంతో మరోసారి వాయిదా వేశారు.

# సీవీ ఆనంద్‌కు చిరంజీవి శు భాకాంక్షలు



తెలంగాణ నూతన డీజీపీగా నియమితులైన సీవీ ఆనంద్‌కు అగ్ర కథానాయకుడు చిరంజీవి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఆనంద్ నాయకత్వంపై తనకున్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. "తెలంగాణ డీజీపీగా నియమితులైనందుకు సీవీ ఆనంద్‌కి నా హృదయపూర్వక అభినందనలు. అత్యంత కీలకమైన బాధ్యత ఇప్పుడు

## ధురంధర్.. ఇక 'ప్రళయ్'..

# రణ్‌వీర్ కొత్త సినిమాపై క్లారిటీ



'ధురంధర్ 2' విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు నటుడు రణ్‌వీర్ సింగ్ . ఈ సినిమా హిట్ తర్వాత గతంలో అంగీకరించిన కొన్ని సినిమాల నుంచి ఆయన వైదొలుగుతున్నారంటూ వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో 'ప్రళయ్' టీమ్ స్పందించింది. ఆయన ఈ సినిమా నుంచి వైదొలగలేదని స్పష్టం చేసింది.రణ్‌వీర్ సింగ్ హీరోగా జై మెహతా తెరకెక్కిస్తున్న చిత్రమిది. వీరిద్దరి మధ్య విభేదాలు వచ్చినట్లు కూడా ఇటీవల ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో టీమ్ స్పందిస్తూ..

"రణ్‌వీర్, జై ఇద్దరూ 'ప్రళయ్' సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. నిరంతరం చర్చలు జరుపుతూ స్క్రిప్ట్‌ను లాక్ చేశారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జోరుగా సాగుతున్నాయి. భారతీయ సినిమాలో ఇప్పటివరకు చూడని ఓ భారీ అద్భుతాన్ని తెరపై ఆవిష్కరించేందుకు చిత్రబృందం సిద్ధమవుతోంది. ఆగస్టులో 'ప్రళయ్' షూటింగ్ ప్రారంభమవుతుంది" అని వెల్లడించింది. దీనికోసం హిందీ చిత్రాలలో మునుపెన్నడూ చూడనివిధంగా ఓ ప్రపంచాన్ని నిర్మించనున్నామని చిత్రబృందం తెలిపింది.ఇక 'ప్రళయ్' విషయానికి వస్తే.. ప్రముఖ బాలీవుడ్ నిర్మాత హన్సల్ మెహతా కుమారుడు జై మెహతా ఈ చిత్రంతో వెండితెరకు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. గతంలో ఆయన 'స్కామ్ 1992', 'లూటేరే' వంటి వెబ్‌సిరీస్‌లకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారు. ఇక, రణ్‌వీర్ 'డాన్ 3' నుంచి వైదొలిగినట్లు కూడా ఇటీవల వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమా (ఙశీఅ 3) నుంచి వెళ్లిపోయినందుకు దర్శకుడికి ఆయన రూ.10 కోట్లు తిరిగి ఇచ్చేందుకు సిద్ధమైనట్లు ప్రచారం జరిగింది. అయితే, దీనిపై ఇంకా అధికారిక స్పందనేదీ రాలేదు.

# 20 ఏళ్లైనా.. ప్రత్యేకం ఆ ఫొటో!

వైవిధ్యమైన చిత్రాలలో ప్రయోగాత్మక పాత్రలతోనే సినీప్రియులకు గుర్తుండిపోయే కథానాయిక కంగనా రనౌత్. ఉత్తరాదితోపాటు దక్షిణాది ప్రేక్షకులకు సుపరిచితమైన ఈ తార చిత్రపరిశ్రమలోకి వచ్చి రెండు దశాబ్దాలు పూర్తి చేసుకుంది. తాజాగా ఈ విషయాన్ని కంగన ఇన్‌స్టాలో ప్రస్తావిస్తూ.. తన సినీ ప్రయాణం ఎక్కడ మొదలైందో అభిమానులతో పంచుకుంది. తన జీవితాన్ని మార్చేసిన ఫొటో అని పేర్కొంటూ తన తొలి పోర్ట్‌ఫోలియో షూట్‌కు సంబంధించిన చిత్రాల్ని పోస్ట్ చేసింది. తన కెరీర్‌ను గుర్తుచేసుకుంటూ.."ఈరోజు నేను చిత్రసీమలో 20ఏళ్లు పూర్తి చేసుకున్నాను. ఇది జతిన్ కంపాని రూపొందించిన నా మొదటి పోర్ట్‌ఫోలియో. దీనివల్లే నాకు 'గ్యాంగ్‌స్టర్'లో సిమ్రాన్ పాత్ర పోషించే అవకాశం లభించింద"ని రాసుకొచ్చింది. 2006లో విడుదలైన 'గ్యాంగ్‌స్టర్' చిత్రానికి అనురాగ్‌బసు దర్శకత్వం వహించారు. ఈ రొమాంటిక్ థ్రిల్లర్‌లో కంగన.. ఇమ్రాన్ హష్మీకి జోడిగా



## ఆయన చేసిన సేవలను గుర్తుపెట్టుకోండి..

# 'కేడీ' పాట వివాదంపై కిచ్చా సుదీప్ కామెంట్స్



ఓ పాట వివాదాస్పదం కావడంతో వార్తల్లో నిలిచిన కన్నడ సినిమా 'కేడీ: ది డెవిల్' ప్రేమ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో కిచ్చా సుదీప్ కీలక పాత్రలో నటించారు. తాజాగా ఆయన ఈ పాట వివాదం గురించి ప్రస్తావిస్తూ దర్శకుడిపై ప్రశంసలు కురిపించారు. బెంగళూరులో జరిగిన మీడియా సమావేశంలో సుదీప్ మాట్లాడుతూ.. విమర్శలు చేసేటప్పుడు ఆ వ్యక్తి గతంలో చేసిన మంచిని కూడా గుర్తుంచుకోవాలని కోరారు. దర్శకుడిని వ్యక్తిగతంగా కించపరచడం సరికాదని అభిప్రాయపడ్డారు."ప్రేమ్ గతంలో ఎన్నో ఎమోషనల్ సాంగ్స్ చేశారు. ముఖ్యంగా తల్లి ప్రేమ నేపథ్యంలో మనల్ని మన తల్లిదండ్రులకు దగ్గర చేసే అద్భుతమైన పాటలెన్నో రూపొందించారు. వాటిని మనం లూప్‌లో విన్నాం. కర్ణాటక బయట ఉన్నవారికి కన్నడ సినిమాకు ఆయన చేసిన సేవ గురించి తెలియకపోవచ్చు. అందుకే వారు విమర్శలు చేస్తున్నారు. ఇక్కడి వారు ఆయన చేసిన సేవలను గుర్తుపెట్టుకోవాలి. నేను ఈ పాటలో తప్పు లేదని అనడం లేదు. కొన్నిసార్లు కొన్ని విషయాలు అనుకున్నట్లుగా జరగవు. అది సహజం. సోషల్ మీడియా అనేది అభిప్రాయాలను పంచుకోవడానికి వేదిక కావచ్చు. కానీ ఒక వ్యక్తిని ఇంత చిన్నచూపు చూడటం సరైన పద్ధతి కాదు. మనవాళ్ల పైనే మనం ఇంత కఠినంగా ఉండటం అవసరమా? దయచేసి ఇలా విమర్శించకండి. ఇది నా అభ్యర్థన మాత్రమే" అని అన్నారు.ధ్రువ్ సర్జా హీరోగా నటించిన సినిమా ఇది. ఇందులోని 'సర్సే నిన్నా సెరగా సర్సే' అంటూ సాగే కన్నడ సాంగ్‌తోపాటు.. ఇతర భాషల్లో డబ్ చేసిన పాటనూ ఇటీవల విడుదల